# Sri Sathya Sai Seva Organisations
## Andhra Pradesh

**Aum Sri Sairam**

సర్క్యులర్ సంఖ్య **01/2026/SP/AP** తేది : **01-01-2026**

### సోదర సోదరీమణులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలతో హృదయపూర్వక సాయిరాం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో **"Sri Sathya Sai Liquid Love"** సేవలలో 2025వ సంవత్సరంలో మీ అందరి సహకారముతో మన రాష్ట్రము ఉన్నతమైన ప్రగతి సాధించింది.

**"Sri Sathya Sai Liquid Love"** ద్వారా ఎక్కువమందికి సేవ అందించే భావముతో **"Sri Sathya Sai Liquid Love APP"** ప్రారంభం అయిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

స్వామివారి దివ్య అనుగ్రహంతో 2025వ సంవత్సరంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అత్యవసర సమయాల్లో **1,000**కి పైగా రక్త యూనిట్లను సమకూర్చగలిగింది. అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని సమకూర్చడం ద్వారా స్వామి ప్రేమను అనేక కుటుంబాలకు చేరవేస్తున్న మనందరి సేవ అపూర్వమైనది.

మనందరికీ గర్వకారణమైన విషయం పరిశీలిస్తే తక్కువ సేవాదళ్‌తో **49,000**కు పైగా రక్తదాతలు మన లిక్విడ్ లవ్ అప్లికేషన్‌లో నమోదు చేసే గొప్ప మైలురాయిని చేరుకోవడం నిజంగా అభినందనీయం.

స్వామివారి శతవర్ష జన్మదినోత్సవాలలో భాగంగా ఈ దివ్య సేవను మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో కింది కార్యాచరణలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించడం జరిగింది.

1. రక్తదాతల సంఖ్య పెంపు కార్యక్రమం.
2. ప్రతి జిల్లాకు లిక్విడ్ లవ్ **incharge** నియామకం.
3. జిల్లా / సమితి స్థాయిలో మరియు వివిధ కళాశాలలలో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు.
4. అత్యవసర సేవకు అవసరమైన రక్త గ్రూప్ కిట్లు, ఫ్లెక్సీలు తదితర సామగ్రి అందించే ఏర్పాటు.
5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 100 మంది "లిక్విడ్ లవ్ సేవాదళ్"ను ఏర్పాటు చేయడం.
6. వీలయినంత త్వరలో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకొని అందరినీ వ్యక్తిగతంగా కలుసుకొని పూర్తి అవగాహన కల్పించుట.

2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకొంటూ ఆంధ్రప్రదేశ్‌లో రక్తం అవసరమగు ప్రతి సోదర / సోదరీమణికీ ముందుగా గుర్తుకు వచ్చే పేరు **"శ్రీ సత్యసాయి లిక్విడ్ లవ్ సర్వీస్"** వచ్చే విధంగా స్వామి అనంత కృపతో ప్రతి రక్త యూనిట్ "లిక్విడ్ లవ్"గా, ఒక నిశ్శబ్ద ప్రార్థనగా, స్వామి దివ్య పాదాల వద్ద ఒక పవిత్ర సేవా అర్పణగా మారాలని ప్రార్థిస్తున్నాను.

సేవలో ముందుకు సాగుదాం - ప్రేమతో సేవ చేద్దాం - ప్రాణాలు కాపాడుదాం - స్వామి సందేశాన్ని వ్యాప్తి చేద్దాం.

(Sri Sathya Sai Liquid Love Web వివరాలు తరువాత పేజీలో చూడగలరు)

**R Lakshmana Rao** - State President, SSSSO AP

9440168606
sp.ap@sssoindia.org
rlaxmanarao@rediffmail.com

Sri Sathya Saran, MIG - 8, APHB Colony,
Old Srikakulam, Srikakulam - 532 001.
**Camp Office:** C-10, Ranga Sai Apartment,
Chitravathi Road, Puttaparthi - 515 134, Sri Sathya Sai District. (A.P.)

**Liquid Love website Link:** https://liquidlove.ssssoindia.org/

**(or type liquid love in google search engine box, then click on website link)**




**Website link click** చేసిన తరువాత పై విధముగా వస్తుంది.

రక్తం కావలసిన వారు **Request Blood** పై క్లిక్ చేసి Patient, Hospital, Attendent వివరములు నింపగలరు. Team members దీనిని నిర్ధారించుకొని, Donors తో Contact అవుతారు. తద్వారా సంబంధిత Donor అవసరమగు రక్తాన్ని Donate చేస్తారు.

గమనిక :

కొత్తగా **Blood Donors** గా చేరవలసిన వారు ~~ఈ~~ **Website** లో **Join as Donor** పై క్లిక్ చేసి తమ యొక్క పేరును నమోదు చేసుకొని అవసరమగు సందర్భములో **Blood Donate** చేయవచ్చును.

శ్రీ సత్యసాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)
రాష్ట్ర అధ్యక్షులు

**R Lakshmana Rao** - State President, SSSSO AP

9440168606
sp.ap@ssssoindia.org
rlaxmanarao@rediffmail.com

Sri Sathya Saran, MIG - 8, APHB Colony,
Old Srikakulam, Srikakulam - 532 001.
**Camp Office:** C-10, Ranga Sai Apartment,
Chitravathi Road, Puttaparthi - 515 134, Sri Sathya Sai District. (A.P.)